పద్మావతీపరిణయము.

28
8528

హరికథలు

శ్రీరస్తు.

పద్మావతీపరిణయము.

ఇది,

హరికథా కాలక్షేపానుకూలంబుగ

బ్ర-శ్రీ, సూత్రం-నారాయణశాస్త్రిగారిచే

రచియింపంబడి,

బిరుదరాజ - శేషాద్రికవిరాజుచే శోధితంబై,

కృతికర్తృప్రార్థనాసంతుష్ట,

శ్రీమన్ముద్దుకృష్ణయాచేంద్రబహదర్వారి

యాజ్ఞచే,

వెంకటగిరిటౌ౯,

శ్రీకాశీవిశ్వనాథముద్రాక్షరశాలయందు

ముద్రాపితంబై,

ప్రకటితంబయ్యె.

౧౮౯౫-వ సం॥ ఆగష్టునెల.

ఉ॥ చందురుబోలునెమ్మొగము చక్కదనంబున ము
ద్దులీనఁగా । నందరుముద్దుకృష్ణవిభుఁ డందరు నేనది సం
స్కృతోక్తినిం । పొందఘటింపముద్దుఁడన నొప్పెముదా
వహావృత్తినట్టిని । న్నొందెడి ముద్దుకృష్ణవిభు నూర్జిత
మంగళసంపదాయువుల్.

క॥ సారంగమాళిరత్నం । బారయభువి ముద్దుకృష్ణ
హంసంబనఁగా । గూరిమిసరసులఁదమ్ముల । గారవమొం
దించివెలయుఁ కవికల్పకమై.

శ్రీనివాసపరబ్రహ్మణేనమః.

శ్రీపద్మావతీ శ్రీనివాసపరిణయకథా

సంగ్రహబోధిక.

శ్రీవేదవ్యాసప్రణీతాష్టాదశపురాణాన్తర్గత శ్రీవేఙ్కటాచలక్షేత్రమాహాత్మ్య ప్రతిపాదక భవిష్యోత్తరాదిమహాపురాణాన్తర్భూత శ్రీపద్మావతీ శ్రీనివాస పరిణయాభిధానానూనగానమాన్య హరికథా కాలక్షేప యోగ్యంబగు నీగ్రంథంబు ననుభవసిద్ధాంతంబులచే నైహికాముష్మిక ఫలప్రదంబనియు, సుధావధీరిణియగు కథాధోరణిచే సదావిబుధశ్లాఘ్యమైనదియు ననియెంచి, శ్రీవేఙ్కటాచలపతిప్రేరితుండనై సజ్జనానుగ్రహంబున నియ్యదిరచియించినాఁడను.

శ్రీనివాసుండు వేదవతీకన్యారత్న దత్తవర పరిపాలన నందగోపారవిందాననా వితీర్ణవర సంరక్షణ భృగుమహాముని పాదాహతిసంక్రుద్ధ మంగళదేవతాన్వేషణ కలికలుషమహార్ణవ మధ్యమగ్నోద్విగ్న మనుజసముద్ధరణ

ప్రముఖకారణంబుల నవలంబించి, శ్రీవేంకటాచలంబు
నకు విజయంబు చేయుటయుఁ, గుపితయై కొల్లాపురిఁ జేరి
యున్న శ్రీదేవి హర్యన్వేషణంబుఁ జేయుచు నాదేవుండు
శ్రీవేంకటాద్రిశిఖరస్థదివ్యతింత్రిణీ తరుసముపగూఢవల్మీక
బిలతలంబుననుండుట విధిరుద్రులచే నెఱింగి వారితోడ
నచ్చటికేగి క్రుస్సిడస్సి యున్న ప్రాణనాథునాతఁడెఱుంగ
కుండునటుల వీక్షించి వగచి తత్పరిపోషణంబునకై వారి
నిద్దఱ గోవత్సంబులుగఁ జేసికొని గోపీరూపంబుతోఁ జో
ళరాజపట్టణంబునకేగి వానినచ్చట విక్రయించి తానున్న
చోటికేగుటయు, నంతనమ్మొదవు మేతకై వేంకటాద్రిశిఖ
రంబునకేగి యప్పుట్టనున్న హరికిఁ బాలొసంగిమఱలి రాఁ
బాల్గానక భూపాలునిసతియు గోపాలునిఁ దండితుఁ జేయ
నది మొదలు వాఁడుగనుపెట్టి హరికిఁ బాల్గురియుచుండు
గోవును గోపుండు కోపంబుతో గొడ్డటవ్రేయ నాఘాతం
బునకు భక్తాభిమానియగు హరి తనశిరంబొసంగి గొల్లని
రూక్షంబుగావీక్షింప వాఁడుమడియుటయు నంతనాయా
హంభారవంబుచేయుచుఁ జోళరాజసభకడకేగంగని యా

తండు విస్మితుండై దాని వెంటఁ దనచారునంపి యచ్చటివిం
తయంతయు నెఱింగి తానేగి హరిసన్నిధి శాపానుగ్రహ
పాత్రుండగుటయు హరియుఁ దద్వ్రణశాంతికై సురగురు
నిరావించి తత్కథితౌషధంబు చేఁ జికిత్సఁ జేయుచుండి యొ
క్కతఱి వరాహదేవునిం గనియాతనితోడి సఖ్యంబుఁ జెంది
తత్ప్రేరిత యశోదాంశసంజాత వకుళా పరికల్పితోపచా
రంబుల నిర్వ్రణుండును బుష్టాంగుండును నై వేఁటకు వెడలు
టయు నారాయణ పురవరాధీశ్వరుండైన యాకాశరాజు
పుత్రాపేక్షయజ్ఞవాటి దున్నించుతఱి వేదవత్యంశంబు నస్వ
ర్ణకమలమధ్యంబున నవతరించియుండు దానినొక్క కన్యార
త్నంబుఁ గైకొని పద్మావతియను పేరిడి పెంచుచుండఁ బ్రాప్త
యౌవనయగు నక్కన్యారత్నంబు తనసఖులతోడ నుద్యా
నంబునకేగి విహరించుచుండ నారదుండేతెంచి సులక్షణ
వతి! నీవు హరిఁ జేపట్టెదవని యెఱింగించి యాతండు య
థాగతంబుగాఁ జనుటయు నంత హరియు వేఁటాడుచు విం
తయైన వేదండంబు వెంటనంటి తఱుముచు నుద్యానంబునఁ
గన్యాసమక్షంబునకు నచ్చి తత్కరతల ప్రేరిత శిలాకుసుమ

జాలపూజితుండై మఱలి వేంకటాద్రిపై కేగి యప్పుట్టలోఁ బవళించియుండ వకుళయే తెంచి హరివృత్తాంతంబెఱింగి కన్యాసంఘటనార్థమై యాకాశరాజ పట్టణంబున కేగుటయు శ్రీహరియునంతకుమున్న కార్యంబుఁ జక్కఁజేయ నెఱుకలసాని వేషంబుతో నేగి చక్కఁజేసివచ్చుటయు వకుళమాలికయుఁగల్యాణ కార్యంబు ఘటించుకొని వచ్చి హరి కెఱింగించి యుండ నాకాశరాజు కులగురువగు సురగురుచే బోధితుండై శుకమునిని రావించి కల్యాణపత్రిక నిచ్చిపంప నమ్మునియు వేంకటేశదేవునికడకేగి కల్యాణపత్రిక నిందిరానాథుని కొసంగి యానందితుండై ప్రతిపత్రిక హరియొసంగ నాకాశరాజుకడకేతెంచి పత్రికనిచ్చి హరిసందేశంబునుం జెప్ప సంతసించి దృఢతరోద్యోగుండగుటయు శ్రీహరియె తనకల్యాణార్థమై శేషగరుడులవలన బ్రహ్మాదిసురుల రావించి సూర్యదేవునిచేఁ గొల్లాపురియందున్న రమాదేవి రావించికొని యలరుచుండి కుబేరునిచే నప్పుగొని యొప్పులకుప్పయై సురమునివరులతోడ గోవిందు విందారగించి రమాసంగతుండై వకుళతోడ గరు

డవాహనంబుతోఁగదలిశుకాశ్రమమార్గంబుగా నారా
యణపురంబుఁజేరి యాకాశరాజ సత్కృతుండై యంతకు
మున్న తనయాజ్ఞచే విశ్వకర్మ నిర్మించియున్న సుంద
రమందిరంబునఁజేరి విళంబిసంవత్సర వైశాఖ శుద్ధదశమీ
శుక్రవారమున రాత్రి పదమూఁడు గడియలవేళ సుము
హూర్తంబునఁబద్మావతీ కన్యారత్నంబును బాణిగ్రహణం
బగుటయు ననునిట్టి దివ్యకథను నామూలాగ్రంబుగాఁబరి
శీలించి యామోదింప సాధువులవేఁడెదను. హరికరుణచే
నియ్యది యాచంద్రతారకంబై విలసిల్లుఁగాత.

శ్రీరస్తు.

శ్రీనివాసపరబ్రహ్మణేనమః.

పద్మావతీపరిణయము.

దేవతాప్రార్థన.

ఆర్యా

అపరిమిత దురిత నీరధిమగ్ననమద్బృందతారణాసక్త్యా
వేంకటనాయకనామ్నా విలసతి శేషాచలేహరిస్సాక్షాత్ ॥

జంఝూటి. ఆదితాళం.

పల్లవి ॥ జయజయ వేంకట-శైలాభరణా ॥ జయ ॥
అనుపల్లవి ॥ జయజయ నతజన సంకటహారణా ॥ జయ॥
విధిముఖదేవ-విరచితసేవ- ప్రథితగణానతభావ॥జయ॥౧॥
నిరత యౌవన-నిజజనజీవన-పరమ సౌఖ్యకర భావన ॥జ॥
గరుడతురంగ-కరుణాపాంగ-తిరుపతిపురవరసంగ ॥ జ ॥

సభాప్రార్థన.

జంఝూటి. ఆదితాళం.

పల్లవి ॥ అయ్యాజనులార మనవివిన-రయ్యా జనులార ॥
అనుప॥ వెయ్యారులిఁ కేలా - దీని ॥ వినరయ్యా ॥
కలియుగ వేంకట-కాంతుని చరితము-దలచుచును-గొలు
చుచును- ... ... వినరయ్యా ॥౧॥
ప్రత్యక్షంబుగఁ బ్రబలిన దైవము-సత్యమని-నిత్యమని ॥ వి ॥
తిరుపతివరదుని- దీపిత మహిమము- సురుచిరమా-సురను
తమా ... ... వినరయ్యా ॥ 3 ॥

వేదవతీకన్యాపూర్వచరిత్రము.

సీ॥ తపసివర్యుఁడు కుశధ్వజనామధేయుండు వేదంబు జపియించువేళ వేద। సంజాతయాకన్య సారససదనాంశ జాతయంచును నాత్మనాతఁడెటిఁగి।యన్వర్థ-వేదవత్యాఖ్యను రచియించి పెంచుచుండెనుదానిఁ బ్రీతినల్ల।సుం దరాంగినిగోరి సురవరనరపతు లేతేరవారల నెడలఁ బలికి। హరియెతక్కనితరు లర్హులేకన్యకు। ననుచునుండ

సంభుఁడనుసురారి । కన్యఁగోరి ప్రియముఁ గానక మునిఁ జం
ప । నతని పత్ని యంత నగ్నిఁ జొచ్చె ॥

క ॥ క్రూరుండా దనుజాధముఁ । డారసి తనుఁ బట్టగవ
యనబలయుభీతి । జ్ఞైరెను మునిమండలితద। పారక్రోధాగ్ని
నసురభస్మంబయ్యెన్ ॥

వ ॥ అంత నాకన్యయొక్కెడఁ దపంబుఁ జేయుచుండె.

తోహర. ఆది.

వేదవతియనెడు విప్రకన్యముని-విభునిగఁ శ్రీవిభుఁ
గోరి । సాదరముగ వని సంయములనుగని- సలిపెనుఁ దప
మటుఁ జేరి ॥ (౧)

పౌలస్త్యుఁడుచని పంకజాక్షిఁగని-పాలసుఁడై పైఁ
బడఁగా । నాలక్ష్మీపతియెడఁ చనునిన్నని-యబలయు శాపం
బిడఁగా॥ (౨)

శాపముఁ గైకొనిచనె రావణుఁడా-జలజాక్షి యుఁద
నమూర్తి । పాపిస్పర్శముఁ బాపగనగ్నిఁ-బడనై చెనుఁ
రమూర్తి ॥ (౩)

ఆదహానుఁడుతన యతివసన్నిధిని - నబలనుసుఖ
ముగదాఁచి । శ్రీదయితుండీస్త్రీమణిఁగొనునెపు- డాదను
బాధమునేఁచి ॥ (౮)

వ ॥ ఇట్లుండ శ్రీరఘురాముండు సీతాలక్ష్మణ సమన్వి
తుండై వనవాసంబునకేగి పంచవటీక్షేత్రంబున వసియిం
చియున్నతఱి సీతాప్రార్థితుండై వింతమృగంబువెంటనం
టిపోయి దాని మాయామయంబనియెఱింగి యస్త్రంబు
చేఁగూలనేయ నాటక్కరి రక్కసుండార్తప్రలాపంబుఁ
జేసె తదార్తధ్వనివంచితయై జానకి లక్ష్మణుని నిష్ఠురం
బులాడి రాముని కడకునంప నాతం డన్నతెఱంగారయు
చునేగ నిందు కందువయెఱింగి కపట సన్యాసియైరావ
ణుండు ధరణిజం గొంపోవునెడ పాతాళతలంబుననుండి
యగ్నిదేవుం డేతెంచి యెడసొచ్చి రావణుని వంచించి ॥

శ్లో ॥ సీతాకృతిధరాంకృత్వా మాయయామేషవాహనః॥
అనుప్రమాణమున మున్ను తనకడనున్న వేదవతీ కన్యక
కుసీతావేషంబు మాయచేఁగావించి యక్కన్యను రావణు
నకిచ్చి జానకిని తాఁదాచియుండెనంత ॥

ఉ॥ రావణుదుష్టదైత్యనికరప్రభుసాధువిరావణుజ్జితై।
రావణుజన్యమందురఘు రాముఁడు నిర్జితుఁజేసిలోకసం।
భావనకై ధరాతనయ భావవిశుద్ధినిఁదెల్పుమంచున। పా
వకుమధ్యమందుఁబెఱబామనుతత్సమఁజూచియిట్లనున్॥

—(*) సీతారామసల్లాపము. (*)—

కాంభోజి - ఝంపతాళము.

రామ॥ పల్లవి॥ ఎలనాగయీవనిత యెవతెసచ్చరిత॥
అనుపల్లవి॥ కలికిరోనీపాలఁ గ్రాలుచున్నదిచాల ॥ఎ॥
సీత॥ పల్లవి॥ వినవయ్యదయితయిది వేదవతివనిత॥
అనుప॥ ఘనదేహావలచినినుగడుదపముఁజేసెమును॥విన॥
రామ॥ తెలివనేనేకపత్నీవ్రతుండనునట్టితెలిఁగెల్లనీమదికిఁ
దేటగాదఁటవే॥ మఱుగిడకచెప్పెదను మహివేంకటేశుఁ
డై కొఱలేకఁగోమలికిఁ గోర్కెఁదీర్చెదను ॥ఎల॥ (౧)

శ్లో॥ మాయావీపరమానందం త్యక్త్వావైకుంఠ ముత్త
మం। స్వామీపుష్కరిణీతీరే రమయాసహమోదతే॥

వ॥ అనియున్నదిగాన సత్యగుణపరీక్షకై యేతెంచిన
భృగుమునియొక్క పాదాహతి వ్యాజంబున శ్రీవైకుంఠం

బునువిడిచి తనతోడ సప్రణయంబుగాఁగలహించి కొల్లాపురిఁజేరియున్న శ్రీదేవినివెదకుచు శ్రీహరి వేంకటాద్రిపైకి వచ్చెననుటకుఁ గారణంబు.

గీ॥ నైమిశారణ్య మునులెల్లనారదోక్తి। సత్త్వగుణని ధిదేవతాతత్త్వమెఱుఁగఁ। గోరిభృగునంపనతఁడువైకుంఠ మునకుఁ। జనిరమాధీశుఁదన్నె నుచరణమునను.

ఉ॥ శ్రీపతివిప్రపాదహతిచేఁ గ్రుధఁజెందిరమావధూటికొ। ల్లాపురిఁజేర నాసతిదఁ లంచితలంచి తదీయమోహాసం। తాపమునోర్వలేమినిలఁ దద్గతిరోయుచువేంకటాద్రిశృం। గోపరితింత్రిణీతరు సముజ్జ్వలితంబగు పుట్టనుండఁగాన్.

— *యశోదాదేవి వకుళమాలయగుటకుఁగారణము.* —

శ్లో॥ పురాయశోదావకుళా కృష్ణస్యజననీప్యాభూత్। అదృష్ట్వాసుఖదంతస్య కల్యాణంతదయాచత ॥

భగవానువాచ॥ జన్మన్యనంతరేదేవి తావకీనంమనోరథం। శ్రీశైలేపూరయిష్యామి కించిత్కాలాదనంతరం ॥

సీ॥ నందగోపునిభార్య నందనుఁడనితనుఁ బ్రేమఁబెం

చినదానిబుణముఁదీర్ప । వరమిచ్చెహరిదాన వకుళయై శే
షాద్రిఁగిటిమూర్తిఁ సేవనాకేవలాత్మ । యైయుండెనిటలక్ష్మి
యాత్మేశ్వరుఁదలంచి యెచ్చటనున్నాఁడో యేమిగతియొ ।
అన్న పానంబులనవసరజ్ఞతఁ జేయువారు లేమికినాత్మవనటఁ
జెంది । యేమికందెనో కుందెనో యెఱుఁగనైతి । నిమిషమైన
నను నను బాసి నిల్వలేఁడు । పతియటంచనుఁగరవీరపట్ట
ణంబు । విడిచినాథునివిసువక వెతకుచుండె.

తోహర.

వెతకుచుండగావిధిరుద్రులుగని-విశ్వజననికిట్లనిరి ।
పతితపావనుఁడు వేంకటశైలము-పైనున్నాఁడనిచనిరి॥౫)

వ॥ ఇట్లువిధిరుద్రులు శ్రీదేవితోడ వేంకటాద్రిపైకిఁజ
నినయనంతరంబ.

తోహర.

కనివగపెల్లునఁగాంతునిపోషణ-కై విధిరుద్రులకనియె ।
వినుతధేనువత్సములగుడనివారిని దోడ్కొనిసిరిచనియె

శ్లో॥ తస్మిన్కాలే విధిస్సాతూ ధేనురూపం సమాశ్రితః।
బ్రహ్మాధేనోః పాలికాభూ ద్గోపాలీకమలాలయా ॥

సాక్షాద్రుద్రోవత్సరూపీ తాభ్యాంచేయంసమాగతా।
చోళరాజగృహంప్రాప్య సామూల్యాయసవత్సకాం। విక్రీ
యగామ్మహాలక్ష్మీ ర్జగామనిజధామచ.

—(*) శ్రీదేవి గోవునమ్ముట. (*)—

కానడ - చాపు.

పల్లవి॥ కొనుఁడీ-గోవునుగై -కొనుఁడీ।
అను ॥ వినుతవత్సముతోడ-వెలయిచ్చిమీరుగై ॥ కొను॥
కన్నబిడ్డగాను కడుప్రేమఁ బెంచితి।
నన్నలారదీని నమ్మంగఁదలఁచియున్నా ॥ కొను॥ (౧)
గంగాధరునివలె రంగుమీఱినట్టి।
శృంగారవత్సముఁ జేర్చియిచ్చెదదీని ॥కొను॥ (౨)
వేంకటగిరినున్న విభునిపోషించెడి।
బింకముతోడనీ వంకకువచ్చితి ॥ కొనుఁడీ॥ (౩)

ఉ॥ ఇవ్విధినమ్ముచుండనవ నీశునిరాణియొఱింగిదూతిచే। నవ్వనితామణిన్బిలువ నంపిసగౌరవదృష్టినిట్లను। న్నెవ్వపురూపుఁజూడఁగరమూవనితామణిఁ బోలుదమ్మనీ। వెవ్వతెనాథుఁడెవ్వఁడుమృగేక్షణయంతయుఁ జెల్పునావుడున్

శ్రీదేవి ॥ గీ ॥ కంబుకంఠనాదు కాంతుఁడు గోపాలుఁ। డనఁగమాకుజాతి యగునె వేఱె। దేవిపేరులరయ దీననే తేటమా। శంక లేలగోవునింకఁగొనుము.

కం ॥ మాయింటఁబుట్టి పెరిగిన। దోయమ్మ యెఱింగిదీ నియుత్తమదుగ్ధం। బాయచ్యుతార్పితంబుగఁ। జేయఁగ నగుశుభము వేయుఁ జెప్పఁగనేలా.

అంత॥

చ॥ ఒడఁబడిరాచవారుకడు నుబ్బునఁగోరిన పైకమియ్యసం। దడి వెడలంగఁబోయిసిరి తావసియించినచోటుఁ జేరెఁబ్రే। ముడిఁదమగొల్లనిన్బిలిచి పూరినవారిగ మేఁపుగోవువెం। బడిఁజను దెమ్మటంచు నరపాలుఁడు వానికినాజ్ఞసేయఁగన్.

తోహర.

గోపుఁడు వేంకటకుధరాగ్రస్థలిఁ - గోవును నిత్యము మేఁపఁగన్।
గోపాలుఁడు తద్గోక్షీరంబును - గొనుచునుండునది చేఁపఁగన్ ॥౭

పాల్గానక భూపాలునిసతి గో - పాలుని దండితుఁ జేయ।
కీల్గానక తండావు వెంటఁబై - కీడెఱుంగకను డాయు॥ (౮)

ముందటివలెనాపుట్టపైకిఁజని- మొదవుహారికిపాల్గురియ।
కందువగనియాగొల్లఁడుమందత-డెందమునందునవెరియ॥
గొల్లఁడుగొడ్డటగోవునువ్రేయఁగ-గోవిందుంఁడిడెశిరము।
ఉల్లమునన్దనభక్తులయాపద-కోర్వమినిచ్చుటవరము(౧౦)
వ్రేఁటుతోడనేతాడిపాడవునై-వెడలెనురక్తమువడిగా।
సూటిగరూతఁపుచూట్కానిగొల్లడు-సుడిసిపడెనువెంబడిగ
ఆవంతటతానంభారవమున-నాక్రోశించుచుఁజనియె। భూ
వరసభకడబోనాతడుమదిబొక్కుచుమంత్రులకనియెఁ॥

(*) చోళరాజువాక్యము. (*)

సురట. ఆదితాళము.

ప॥ ఈయావిటుమనకెదురుగఁబొరలుచు- నేలనఱచు
చున్నదియో ॥ ఈ ॥

అను॥ చేయదగినదియ్యదియనితెలియక - జేట్పడెనామ
దిభయదముగా - పోయిన్యైనను వెంబడిగోభావము- పొం
పెరుంగభద్రముగా ॥ ఈ ॥

తడయకపతిమందకుఁగొంపొమ్మని - తనచారునికటుసె

లపిఁగా। వడివడిగాఁజనవాఁడుదానివెం - బడివల్మీకము
కడరాఁగా ॥ఈ॥ (౧)

కనిచారుండటంచఁగలివింతయుభూ - కాంతునికంతయుఁ
దెలుపఁగను। జనిపతిమడిసిన గొల్లనిరక్తముఁ- గనిమది
కోపముసలుపఁగను ॥ఈ॥ (౨)

అదివిని వేంకటసదనుడుఁగాయము- మదిలోఁబ్రాఁపగు
వెతఁజేయ। అదయత శాపమునవనీపతికీ - నదరుచువాఁ
డునుస్తుతిఁజేయ ॥ ఈ ॥ (౩)

తాళవృత్తము ॥ భూపతియటఁజేర, గోపముమదిమీఱ
శ్రీపతిదయజాఱ, చింతదూఱ। శాపమీఁబవిసార, సరణిగఁ
బతిఘోర, తాపమొందుచుధీర, ధర్మమార ॥

(*) రాజకృతావతారస్తుతి. (*)

ధన్యాసి. ఆదితాళము.

దేవదేవమాంపాలయశ్రీవర - దీనపోషణచణనారాయణ॥
అ॥ భావజాతశతభవ్యరూపముని - భావనీరజవికాసవి
చక్షణ॥ ... ... ॥దేవ॥

వేదచోరకాసురసంహారక - విధివిహితాగమ గిర్యు
ద్ధారక । భూదయితామణి కామితపూరక - పూర్ణభక్తి
ప్రహ్లాదమోదక ॥ ... ... ॥ దేవ ॥ ౧ ॥

బలినిగ్రహసమనుగ్రహకారణ - పార్థివనికురంబాబ్ధివిశో
షణ । బలవద్రావణప్రముఖవిదారణ - హాలదివ్యాయుధ
హస్తాభరణ ॥ ... ... ॥ దేవ ॥ ౨ ॥

కామగర్వనిగ్రహణవిచక్షణ - కలితదివ్యహయవదన
దయేక్షణ । కామదాయివేంకటగిరిరక్షణ - కమలానా
యకగజపతిమోక్షణ ॥ ... ... ॥ దేవ ॥ 3 ॥

చోళరాజునుగూర్చిశ్రీహరివచించినది.

శ్లో ॥ ధేనుపాలాయుధాఘాతా జ్జాతందుఃఖం మహా
ద్భుతం । శిరోభిన్నం ధేనుపేనదయాహీనేనదుర్మతే ॥ ౧॥

యజమానోగృహేయస్తు నవిచారపరోభవేత్ ।
స్త్రీపుత్రాద్యైఃకృతంకర్మ-తస్యానిష్టకరంవిదుః ॥ ౨ ॥

ఇత్యుక్త్వాభగవాన్దేవ శ్శశాపనృపపుంగవం ।
మచ్ఛాపోహ్యానృతంనస్యాదితివేదవిదోవిదుః ॥ ॥ 3 ॥

యావత్కలియుగంతిష్ఠేత్తావద్దుఃఖభవాన్నృప ।
భవిష్యతినృపశ్రేష్ఠ ఆకాశఇతినామవాన్ ॥ ॥ ౪ ॥
సోపిదాస్యతిమేకన్యాం నామ్నా పద్మావతీంశుభాం ।
కన్యాదానస్యకాలేచ దదాతివరదక్షిణాం ॥ ॥ ౫ ॥
కిరీటంశతభారంచరత్నవజ్రసమంచితం ।
శుక్రవారేతుసాయాహ్నే కిరీటంధారయామ్యహం ॥ ౬ ॥
కిరీటధారణాస్యాత్తాం నేత్రేమేజలపూరితే।
ఘటికాషట్కమాత్రం తేసుఖంతత్రభవిష్యతి ॥ ॥ ౭ ॥

ఆర్య.

భూపతవప్రార్థనయా విగళితకోపోఽపినత్యజేవాచం।
తస్మాత్త్వమాయుగాంతం దుస్సహమనుభుఙ్క్ష్వజన్మపైశాచం ॥ ॥ ౧ ॥
అభిషిచ్యరత్నమకుటే నిహితేభక్తేన తోండమానేన।
ఆనందీభవతా ద్భార్గవవారేవిలోక్యమానేన ॥ ౨ ॥

తోహర.

ఔరాయీవ్రణమార్పఁగఁజాలెడి- యౌషధమిదియ
తెలుపన్ । సౌరాచార్యుఁడు జాలునంచుఁదన - స్వాం

తమునందునఁదలఁపక ॥ (౧౩)

శ్లో ॥ ఆగతంచగురుంద్రుష్ట్వా స్వౌషధంవదమేద్రుతం ।
ఇత్యాజ్ఞప్తోసురగురుః ప్రోవాచస్వౌషధంహరేః ॥౧॥
క్షీరమౌదుంబరందేవతధాకార్వ్యాసమర్కజం ।
మేళయిత్వారమాకాంత తత్తత్తోపరిధార్యతాం ॥ ౨ ॥
త్తో హార

ఆదరమునగురువకర్ణతూలమున నగునిదిపరమచికిత్స ।
ఔదుంబరక్షీరార్క్తమైనవ్రణమాపుఁనువిడువిచికిత్స॥౧౪

బృహస్పతి వాక్యము.

సామరాగము. చాపు.

పరమాత్మనీకిదిమందు-సురరక్షకానీకీ-చోద్యమేమందు॥ప
ఉరుతరభవరోగపరిహారమందు
భవచ్ఛరణాబ్జస్మరణమేచాలినమందు ॥ప ౧ ॥
ఆధిదైవికముఖవ్యాధినివారణ
సాధకత్వన్నామ స్మరణమేమందు ॥ పర ॥ ౨ ॥
కలియుగమందున- ఖ్యాతిఁజెందిపొందు
జలజాక్షవెంకటాచలవర్యమందు ॥ పర ॥ ౩ ॥

వ ॥ ఇట్లువినుతించి తాఁజెప్పినయాామధంబునకుఁబథ్యంబునుంజెప్పినాకపట్టణంబునకేగెనంత ॥

సీ ॥ హరియంతనొక్కనాఁడౌషధానయనార్థ మగ్గిరిదిగివచ్చునవసరమున। దనుజుని శ్యామాకధాన్యాపహారినివధియించిసబలుఁడైవచ్చువాని। శ్వేతవరాహుఁదర్శించి భీతునిమాడ్కిఁబరుగిడఁగిటిమూర్తిఁ పట్టికొనఁగ। వెంట రాఁగాన్పించెవిశ్వమూర్తిని నాతఁడద్భుతంబందుచుహరినిగాంచుఁ। గొండపైకినేగికుహనాన్వరూపుని। నుపచరింపవకుళనొప్పగించెనంత వకుళచక్రి నన్నపానాదుల। బాలనంబుఁజేసెబాలుమాడ్కి ॥

శ్లో ॥ హరి ॥ అత్రైవనివసామీతిసంకల్పోమమవర్తతే। స్థలందేహ్యవనీకాంత యావత్కలియుగం భవేత్ ॥
వరాహ ॥ ఉవాచవచనందేవస్థ్సలంమాల్యేనగృహ్యతాం॥
హరి ॥ ప్రథమందర్శనంతేస్యాన్నైవేద్యం క్షీరసేచనం।
ఇదమేవవరంద్రవ్యం దదామికరుణానిధే ॥

శ్రీపద్మావత్యవతారకథా.

ఆర్య॥ పుత్రీయద్గగనాభిధవిభునాయజ్ఞాయశోధితాధరణి॥

తత్ర సన్నాజ్ఞా బ్రాత్తాం కంన్యాంధరణీ పుపోషన్నపతరుణీ॥
పద్మంబునఁ గనఁబడినదియనియిడెఁ- బద్మావతియను పేరు।
పద్మాపతియీబాలనెపుడుచే - పట్టుననుచుమదిగోరు॥ ()

శా॥ ఆకాశావనిపాలుడంతమది నత్యానందముంబొం
దియా। లోకారాధ్యరమాంశజాతయనియాలోచించి త
ద్వర్ధనా। స్తోకప్రేమనిబద్ధచిత్తుఁడయియెంతో వేడ్కనుం
డంగనా। భూకాంతాత్మసతీలలామగనె సత్పుత్రు న్సు
చారిత్రునిన్॥

క॥ వసుదానప్రియుఁడీతఁడు। వసుదానుఁడనంగనొ
ప్పువసుమతిననియా। వసుధేశుఁడాఖ్యనాంగీ। రసుచేఁ
జేయించెఁబుత్రరత్నంబునకున్॥

వ॥ ఇట్లుకులగురువగు సురగురుని చేఁ బుత్రికామణి
కిఁ బుత్రరత్నంబునకును జాతకర్మ నామకరణంబులుని
ర్వర్తించి సంతసించుచుండె॥

—(*) ఆకాశరాజాశయము.(*)—

ఫరజు - ఆది.

సర్వోత్తముఁడనైతినేని-సర్వాశ్రయయౌశ్రీపతిసుతఁగాఁ
జేంది ... ... ॥సర్వో॥

ఉర్వీతలమున-నుదయించినయీ- పర్వేందుముఖిఁజే- పట్ట
గానుశ్రీ-పతితాను-నిర్వహింపఁబూను-గాన- సరో॥ ౧॥
జనకునిఁగానన్ను జనులెంచఁగనా- జననముసఫలతచెందఁ
గాను-శ్రీ-జానిపూను- జామాతయౌను-గాన ॥సరో॥౨॥
శ్రీవేంకటముఖసిద్ధస్థలముల-సేవచేసినే జేసినతపములు। సి
ద్ధిఁబొందె-ముక్తభావమిందె-నాయాత్మపొందెఁ.గాన. స॥

వ॥ ఆకాశరాజిట్లు సంతసించియు సంప్రాప్త యౌవన
యగు పద్మావతీ కన్యారత్నంబునకు వరప్రాప్తికై చింతిం
చుచు నీదివ్యకన్యను రంగనాథుండు కాంచీపురవరద దే
వుండుశ్రీవెంకటాద్రినాథుండువీరికిఁదప్పనితరులకెట్లియ్యం
దగుననియుండి చంద్రాంశజాతుండైనపుత్రునికిఁ జౌలో
పనయనంబుల నిర్వర్తించియుండెనంత ॥

పద్మావతీశృంగారవనవిహారము.

పంచపాదిసీసము.

పద్మా॥ అమ్మనాచెలులతో నారామమహిలోన నాడంగఁ
.బోవలె నాజ్ఞ యొసఁగు।

ధరణీ ॥ పసిబాలనేనెట్లు పంపుదునొంటిమై జనకుని కెఱిఁ
గించి చనుముపుత్రి ।

పద్మా ॥ పూజకుఁగానీకుఁ బువ్వులఁదెచ్చెద జనకున కెఱిఁ
గింపు జననినీవ ।

ధర ॥ పూలకై నీవేలపోవలెనోబాల - పంపుదువలసినప
రిజనంబు ।

పద్మా ॥ నీవలెమాధవు నేఁబూజచేసెద - నేఁజేయుపూజ
కునెలవువనము ।

ధర ॥ ఎంతచెప్పినవినవై తివేమిసేతుఁ ।
పద్మా ॥ బంపుమెఱగెదనీపాదపద్మములకు ।
ననఁగఁదగురీతిసుతకుఁదానాజ్ఞ సేయ ।
వెడలెఁబద్మావతీదేవి వేడ్కవనికి॥

హిందుస్థాని, చాపు.

వనరుహానేత్రయీ వనరమణీయతఁ గనులపండువుగానుగ
నుఁగొనుమీ॥

తామరసాక్షిమందారమల్లికలుప్రేమతోఁగూడినపెంపుగ

ను। కోమలికను మొకకుమటఁ జేరికొని । కురియుచునున్న వి
పై పై బూల ... ... వన (౧)

సొంపగుచూతము చంపకలతఁగూడి దంపతిభావముఁ ద
లఁపించె! పెంపగు నీదగు పెండిలినిర్విధి నింపుగఁజూతుమే
యిందుముఖి ॥ ... ... వన (౨)

చెలియరొ నీకడఁజిల్కలగమి సేరి-పలికెడిభావము పాటిం
చితే। వలనుగ వేంకటవల్లభునకు నీకుఁ గలయికకలదనుగ
తిదెల్పు ॥ ... ... వన ॥3 ॥

పద్మాసఖీపరస్పరసల్లాపము

సీసపద్యము.

పద్మా ॥ పున్నాగమును డాయఁబోదు రావలదన్న ।
సఖి ॥ నీతోడివారమే నెలతమేము ।
ప ॥ గోరంటఁగూడెదఁ గూడరావలదన్న ।
స ॥ నిష్టమైనదిమాకు నెఱుఁగఁబడదె ।
ప ॥ యేనశోకాప్తికై యేగెదవలదన్నఁ ।
స ॥ గలకంఠియదిమాకుఁగా దెతలఁప ॥

ప ॥ తిలకంబుమఱచితితిరిగిచూచెదనన్నఁ ।
స ॥ జూచినదేగదసుదతియదియు ।

గీ ॥ ననుచునర్మంబులాడుచు ననుపమాన । మూర్ఛనాగ్రామసంగతిమోహితాళి। కీరకోకిలకలరవశారికాళి। వన్యదేవతయైరాజకన్యయొప్పె ॥

శ్లో ॥ తదాగతో నారదస్తు వృద్ధోభూత్వాజటాధరః।
హస్తందర్శయమేపుత్రి లక్షణానివదామి తే ॥

త్వంహిక్షీరాబ్ధిసంభూతా లక్ష్మీరివహిదృశ్యసే ।
పతిర్భవతిధర్మజ్ఞే త్రిలోకేశోరమాపతిః ॥

వ ॥ అనియిట్లు నారదముని పద్మావతికిఁ దెల్పిచనిన యనంతరంబ శ్రీనివాసుఁడువకుళాపరికల్పితోపచారంబులనిర్వాణుండునుపుష్టాంగుండునునై సంకల్పకల్పితానిలవేగవాహారూఢుండై వేటకుఁగా వకుళమాలికకుంజెప్పివెడలె॥

దేశీయకల్యాణి. ఆది.

వేటాడెనుశ్రీ వేంకటనాథుఁడు వేడ్కమీఱ వాయువేగాశ్వముతో ॥ ... ... వే ॥ ౧ ॥

దీటులేనితనధీరత మెఱయఁగ - ధాటిగ మొకములఁదఱు
ముచువనమున ॥ వే ॥ (౨)

ముద్దుగదిద్దిన మోహనతిలకము - కొద్దిచెమటఁగఱఁగు
చుసొంపొలయఁగ ॥ వే॥ (3)

వేషము కామునివిధమునమరఁగ - భూషణరాజియుఁ
బొలుపుగ మెఱయఁగ ॥ వే॥ (౪)

అలిగణసంవృత మగునరవిందము - పొలుపుననలకో
జ్వలముఖమమరఁగ ॥ వే॥ (౫)

తోహర.

వేఁటాడుచు శ్రీవేంకటనాథుఁడు - వేదండము వెనుదగిలి ।
దాఁటించెను నిజతురగము దాను - ద్యానమునక్కరిమిగిలి ॥
ప్రతికృతిఁజేసితిపరమపురుషునినుఁ - బద్మావతితోఁజేర్చి ।
హితమును దెల్పెడుగతినక్కరిబృంహితమునుఁజేసెను బేర్చి
ఆయారవమునననతిక్షీణపుత్రై - యరవిందాననలంతఁ ।
చేయఁదగినదియ్యదియని తెలియక - చేట్పడియుండిరిచింతఁ
జెలులంతటనుస్త్రీలతాకులై - శ్రీపద్మావతిఁబట్టి ।
తల్లడగొనికిల్కికొపలదుభయంబని - వలువనుజక్కఁగఁగట్టి ॥

పద్మావతీసఖీవచనము.

గౌళిపంతు. చాపు.

సఖి॥ పల్లి॥ ఏలావచ్చితిమమ్మ-యీవనమున॥ కేలా ॥

అ ॥ ఏలావచ్చితిమమ్మ బాలామణినిగొని చాలవనచర, జాలమున ప్రతికూలమయ్యె వాలు దెలియక ॥ఏ ॥

వచ్చెడివేళ-రాజపత్ని-వలదనిచాలఁ-జెప్పగవీటఁ-బుచ్చి యవలీల-మనతోనిందు-వచ్చెనీబాల॥ ద్రుత ॥ ఇచ్చటను మనకిట్లుజరిగిన-పొచ్చెమంతయువిన్న దేవియుఁ-జెచ్చెరను గోపమునమనపై-మచ్చగించియు నేమిసేయునో ॥ఏ॥ (౧)

పద్మా॥ చెలులార యింత-నీమది నేల-చెందఁగచింత-నాయ దిదా-పలికన్ను సుంత- చలియించెను - గలదేయీవింత ॥ ద్రు ॥ తలపనియ్యదికలితశుభమను-పలుకు పెద్దలవలనవిం టిని-గలుగకుండుఁడి- చెలఁగుబంగరువలువవాఁడీ - ఫలముని చ్చెడి ॥ చెలులార ॥ (౨)

స ॥ సుదతిరొవినవే-దాపలభుజమదరెనుగనవే-యీశకు నసం-పదలఁజేకొనవే॥ మమ్మెల్లనువదలకమనవే॥ ద్రుత ॥ప

దిలముగనీ- మదినిగలస, మ్మదముదీర్పఁగసదయవేంకట.
సదనుఁడీశ్వరుఁ, డదనుగనుఁగొని, ముదితవచ్చెడు, నిది
యసమయము ॥ ఏ॥ (3)

పద్మా ॥ క ॥ వెగడొందఁజేసియగ్గజ । మగములనిటుదూ
ఱిపారె నగపడదుగటా । మగుడంగవచ్చునేమో । వగ
లొందకయెల్లయెడలవారకకనుఁడీ ॥

వ ॥ ఇట్లుపద్మావతీప్రేరితులై సఖులుతమముందటను ॥

తోహార

కనుఁగొనిరెదుటనుగనకాంబరధరుఘననీలునిశ్రీధరుని।
వనజాక్షులసద్వాహారూఢునివరచాపోజ్వలకరుని॥ ౨౦॥

సఖీవాక్యము.

జంఝూటి. ఆది.

పల్లవి॥ ఎవఁడమ్మావీఁ, డెదురనున్నట్టివాఁ॥ డెవ ॥ మన ॥
అను ॥ ధవళాశ్వముపైఁ దనరుచున్నట్టివాఁ ॥ డెవ ॥
మనసిజుఁడనివీని, మదినెంచినవాని, జనకుఁడౌశ్రీజాని,
జానొప్పినవాఁ ॥ డెవ॥ (౧)

వనచరాకారత, వరలుచునున్నాఁడు, తనకరములశరధ
నువులొప్పినవాఁ॥ దేవ॥ (౨)
ఎంతైననునీ, చందమువానిని, విందుమెకందుమె, వేంకట
పతితో ॥ దేవడ॥ (3)

వ॥ తమలోఁదా మిట్లు పలుకుచున్నఁ బద్మావతి సఖు
లకిట్లనియె.

గీ॥ ఆడువారమిచటనాడుచునుండఁగఁ । దగదురాన
టంచుఁదలఁచకితఁడు । ఇచటికేలవచ్చెనేమిటివాఁడనియె
ఱుఁగనడుగరమ్మ యింతులార ॥

అనిన సఖులు హారికిట్లనిరి ॥

ఘరజు. ఆది.

నీకిటకేలరాక, నిజముగఁ దెల్పుమా, కుజనపద్ధతిఁ
బోక॥ ॥నీకి॥

కోకిలవాణులు, కూడియాడుచుఁగడు, జోకనునుండెదు,
చోటికివనచర॥ నీకిట॥ (౧)
వచ్చినవాఁడవు-చెచ్చెరఁగదలక-మచ్చికఁబూబోణి, హె
చ్చుగఁజూచుచు॥ నీకిట॥ (౨)

వినరా వేంకట, విభుహృదయేశ్వరిఁ, గనుగొనకిప్పుడ, కద
లుము వేవేగ ॥ నీకిట॥ (3)

గీ॥ ఇటులనడుగ వారినీక్షించిపుండరీ। కాక్షుఁడనియె వారిజాక్షులార। యిచటికేనువచ్చు టెల్లనీరాజాస్య। ప జ్జకార్యమనినఁబడతులనిరి ॥

ఉ॥ ఆపనియేమొ తెల్పఁదగు నాంతరసంశయమూడు నట్లుగా। నీపితృమాతృభ్రాతృ భగినీముఖ బంధుజనంబు లెవ్వరో। దీపితనామమెద్ది వసతిస్థలగోత్రకులంబులెవ్వని। రూపముచూడజూడనతిరుచ్యమునయ్యెడి మోహనాకృతీ॥

అన్యోన్యసంభాషణము.

ద్విపద ॥ హరి ॥ సరసిజాననలార చక్కఁగా వినుఁడు,
వరకన్యకాపేక్షవచ్చినవాఁడ ॥ (౧)

ననుచుఁబద్మావతి యానవాబ్జంబు,
గనుఁగొనివినుము నా, కులతెఱంగెల్ల॥ (౨)

వనజారికులమున వాసిష్ఠగోత్ర,
మునజనియించితి ముదితనాతల్లి ॥ (3)

దేవకియా వసుదేవుండుతండ్రి ,
భావింపనాయన్న బలరామమూర్తి ॥ (౪)
తరళాక్షినా సహోదరియాసుభద్ర ,
వరుఁడనుంగుమఱంది నాకేశసుతుఁడు ॥ (౫)
ఇష్టబంధువులునాకిలఁబాండవేయు,
లష్టమినడురేయినవతరించితిని ॥ (౬)
నదికారణంబుగా నయ్యెఁగృష్ణాఖ్య ,
యదిగాకతల్లిచాయను బుట్టుకతన ॥ (౭)
నీపేరువెలసెనో యిందీవరాక్షి ,
కోపగించకనీదు కులగోత్రములను ॥ (౮)
నాకెఱింగింపుము నావుడుజూచి ,
పద్మా యాకాశభూమీశు నాత్మజనేను ॥ (౯)
వనచరవింటివా వనజారికులము ,
వినుతాత్రిగోత్రంబు వెలయునుసాధ్వి ॥ (౧౦)
ధరణీసమాఖ్య నాతల్లిమద్భ్రాత ,
వరగుణమణిఖని వసుదానుఁడనఁగ ॥ (౧౧)

నలరఁబద్మావతియందుకనన్నుఁ,
బలుకకవేఁత్రోవఁ బట్టుకిరాత ॥ (౧౨)

యనియాడుపద్మాక్షి యంతికంబునకు ,
వనజదళాక్షుఁడు వచ్చియిట్లనియెఁ ॥ (౧౩)

బలుకుప్రల్లదనంబు బాగుగాదనుచుఁ ,
బలుకుసదుక్తి నీభావమందిడక ॥ (౧౪)

అగణితగుణయిట్టులాడనన్నీడ ,
నగునెయన్నము జలంబైనలోకమున ॥ (౧౫)

నిచ్చుచోఁబ్రియభాష నెసగంగవలయు,
మెచ్చగుసద్గతిమేకొనుఁగాన॥ (౧౬)

కామార్థినైయె నీదుకడకునేరాఁగఁ,
బ్రేమసీయాత్మనా ప్రీతిగానిచ్చి ॥ (౧౭)

నన్నుతికెక్కుమో చానరోయనినఁ ,
గన్నులెఱ్ఱనచేసి కటకుగాఁజూచి ॥ (౧౮)

పద్మా ॥ యోరికిరాతనీపూరకపోక ,
ధారుణీశ్వరపుత్రిఁ దగునెయిట్లాడఁ॥ (౧౯)

బ్రతుకంగవలచితే పాఱుము వేగ,
బతివచ్చెనేని నిన్నట్టె దండించు ॥ (౨౦)

ననఁగఁగోమలితోడ నజ్ఞాతుఁడనియె,
హరి ॥ వినుముధమజ్ఞుఁడౌ విభుఁడు మీతండ్రి ॥ (౨౧)

తప్పులేకయెన్నన్ను దండించునెట్లు,
తప్పుగల్గిన వెనుక దండింపమేలే॥ (౨౨)

కోరినసుఖము చేకూఱిన వెనుక,
సారమౌమరణంబు చానరోయరయ ॥ (౨౩)

కన్యక నీవునేఁగానెవరుండ,
నన్యాయమేకోరననఁగఁగోపించి ॥ (౨౪)

పద్మా ॥ దుష్టకిరాతక దూరంబుపోక
నష్టతగోరెదు నయమానేనీకు ॥ (౨౫)

గళబంధనము సేసి కారనిన్నుంచి,
ఖలశిక్ష జేయు నాకాశ భూవిభుఁడు॥ (౨౬)

నీవారివిడనాడి నీవిట్లుగాఁగ,
భావింపనేలరా పాఱుము వేగ ॥ (౨౭)

ననఁగ వేంకటనాథుఁ డారూఢవాహ,
మునునడిపించుచు ముందఱఁబోయి ॥ (౨౮)

హరి ॥ మగువపుట్టిననాఁడె మడియుట నిజము ,
వగఁజెందగా విధివదలునే యేరిఁ ॥ (౨౯)

గాననీతోరతిఁగాంక్షించినాఁడ,
నేననివచ్చుచో నెలతవీక్షించి॥ (30)

చెలులకాజ్ఞనొసంగి చెచ్చెర తాను ,
శిలలరువ్వగనాజి చేట్పడియవని ॥ (3౧)

బడెనంతహరిశిలా ప్రహతులనొచ్చి ,
వడివడి వేంకట వరశైలమునకు ॥ (3౨)

జనితనపై వల్లె చక్కఁగాఁగప్పి,
కొనిపవళించెను గుప్తభావమున ॥ (33)

శ్లో ॥ తదాగతా చసాదేవీ సేవార్థం వకుళా శుభా ॥
షడ్విధాన్నం సమాదాయ సూపాపూప సమన్వితం ।
శయానం శ్రీనివాసంచ వల్మీక స్థానసుస్థితం ॥

శ్వసంతందీర్ఘనిశ్వాసం రుదంతంనేత్రబిందుభిః । అ.
భాషమాణంశ్రీకాంతం బభాషేవకుళాశుభా ॥

హరితోవకుళపల్కుట.

బ్యాహాక్ . ఆది.

పల్ల ॥ తనయయేలమాటాడవు. ముద్దు ॥ తన॥

అ ॥ వినుతధైర్యసదార్యసంభావ్య ॥ తనయ॥

ఎన్నడునీవిటు చిన్నఁబోయినదినా - కన్నులఁజూడలేద
న్నానన్నన్న॥ ॥ తనయ ॥ (౧)

వెక్కివెక్కి యేడ్చుచునా దిక్కైకనఁజూడకనీ,చక్కఁదన
ముమాని స్రుక్కుచుముద్దు॥ ॥ తనయ ॥ (౨)

సంకటపడక శ్రీవెంకటపతి నిశ్శంకతమదిదెల్పు మింకై
ననుముద్దు॥ ॥ తనయ ॥ (౩)

వ. ఇట్లనేకవిధంబులనడిగియు హరివలనఁబలుకుగాన
కపరితపించుచు వకుళా మహిళారత్నంబు శ్రీహరిపైవల్లె
వాత్సల్యంబునఁ దొలంగంద్రోచి సస్వేదంబగుశరీరంబంటి

కరకమలంబుననివురుచు నన్నుఁగన్నతండ్రీ నాపాలిభాగ్య మావలదన్న వేఁటకొంటినేలయే గితివియందుఁగన్యకలునో కిరోఁచెంచుగేవతలు మోహించిరోలేక గంధర్వాదికన్యక లంగంటివో యింకెయ్యది నీమనోగతంబు దానినెఱుంగ వేఁడెద జంకుపీడిస్రుకక్కకగ్రక్కున నిక్కంబుగానీమక్కువదెల్పినం జక్కఁజేసెదఁడక్కుగాదనిన తల్లికిఁడక్కరిబిడ్డ యిట్లని యోఁదల్లీనన్నుల్లంబునందలంచిన నీకల్లలెల్లనంటనో ల్లవన నాకెక్కుడివియివి తెల్లంబువినుము.

(*) హరివాక్యము. (*)

హుసేని. చాపుతాళము.

ప ॥ వినవమ్మనామనవిని - వినుపింతువేగ ॥ వినవమ్మ॥

అ ॥ వనమునకునునేను - జనినవృత్తాంతమెల్ల ॥ వి

వేఁటకుజనిపూల,తోఁటలోఁగనుగొంటినొక,బోఁటిని దానికిసరి, సాటిచానజగానఁగాన ॥ వినవమ్మ ॥ (౧)

చెలులతోనాడెడియా, చెలినినేవలచితినని,పలుకఁగో పమునన్నాపై, శిలలరువ్విరివారు ॥ వి ॥ (౨)

పంకజనేత్రలిటు, సంకటపెట్టగనువేగ, వేంకటాద్రికి నినేను, జంకుచువచ్చినవాఁడ ॥ వి ॥ (3)

హిందుస్థాని. ఆదితాళము.

వెయ్యేలనేవినవే - యోతల్లి ॥ వెయ్యేల ॥

అయ్యేలనాగను, జయ్యననాదగు, శయ్యనుజేర్పక, జననిరో౯బ్రతుకను ॥ వె ॥ (౧)

అవ్వానీవిపు, డాలోచించక, యవ్వనితామణి, నడుగఁబొందగు ॥ వె ॥ (౨)

శిలలరువ్విన, చెలియని యెంచక, కలికి నీవడుగనా, కామినిప్రియపడు ॥ వె ॥ (3)

చనివేంకటపతి, కనియాకన్యను, జనపతినడుగఁగఁ,జయ్యననిచ్చును ॥ వె ॥ (ర)

వినవే వెంకట, విభుహృదయేశ్వరి, యనిరి కాననా, యతివనాసొమ్మగు ॥ వెయ్యేల ॥ (౫)

శ్లో ॥ ఘటయాశువరాంగింతా మాకాశన్నృపనందినీం । తాంవినానహిజీవామి సత్యమిత్యవధారయ॥ (౧)

గవాంకోటిసహస్రేణ హయానామయుతైస్తథా । సు
వర్ణతిలదానైశ్చ సమంమాంగల్యవర్ధనం ॥ (౨)

వకుళ ॥ కుత్రాస్తే జగదాధార త్వయాయత్ర నిరీక్షి
తా । తన్మార్గం వదగోవిందగచ్ఛామిః కరుణానిధే ॥

వచనం ॥ అనిన శ్రీహరి తత్కన్యావృత్తాంతంబు నెఱిం
గించి తనయవతారంబా పద్మావతీనిమిత్తంబనియునుఁ దే
టపఱచి మఱియునిట్లనియె ॥

చ ॥ అనియిటువల్కి యంబవిను మచ్చటికిన్జనుమార్గ
మేర్పడన్ । వినుతమహీధరంబుడిగి వేచనుచోఁగపిలేశ దే
వుని । న్గనివరసిద్ధి వేఁడిచనఁగాఁగలశోద్భవునాశ్రమంబున
న్గనెదచటన్ నృపాత్మజకుఁగా శివపూజనొనర్చువారలన్ ॥

గీ ॥ వారిఁగలసినీవు వరదునిఁబూజించి । వారితోడఁ
జనుము వారిజాస్య । నగరవచనములను దాఁజెంబుగానా
డి । చక్కఁజేసిరమ్ము జాగులేక ॥

వ ॥ అంత నచ్చటపద్మావతియు హరినలయించి తో
లంగించి తన్మోహావిష్టయై మూర్ఛాదికతిపయమన్మథదశ

లకగపడి యతిభరంబున సఖులతోడ మందిరాభ్యన్తరం బుఁజేరి తద్విరహాకులలై కందికుందుచున్న తెఱంగెఱింగి యేతెంచి ధరణీదేవితనయకిట్లనియె. పట్టినీవిట్టివెతలఁగుం దనేల? తల్లీ నీయుల్లంబునంగల కోర్కెఁ దెల్లంబుగా నుగ్గడింపఁజక్కఁ జేసెదలోకంబున బిడ్డలకుఁ దల్లికన్నఁ బ్రియ బంధువులెవరుకలరని మఱియును ॥

(*) ధరణీదేవీవాక్యము. (*)

బేగడ-రూపకము.

పల్లవి॥ తెల్పుముబాలా- తెఱకియిటుగుందెదేల (తెల్పు)

అనుప॥ కల్పితపల్లవశయ్యను- కాయమునిటువైచి చింత-
సల్పఁగమామదిలోనఁ - జాలభీతియొదవెఁగాన (తెల్పు)

అన్నపానములనువీడి - యతిశయతాపంబుదాడి- చిన్నఁబోయిమోమువాడి- చెప్పటకోడి- యున్నతెఱఁగుపువ్వుబోడి -యుచ్చరింపుమాపాడి- కన్నెవేంకటేశుఁగూడి- కాంతుఁజేతునమ్మవేఁడి- ద్రుత ॥ పన్నగవేణిరొవినుమా- కన్నయినవారలెవరు - సన్నుతాంగికలతెఱంగు- విన్నవించువేవేగ ॥ (తెల్పుముబాలా)

గీ॥ పలువిధంబులనడుగంగఁబలుకకున్నఁ। దల్లిదండ్రు లుదిగులొందితనయకపుడు। దేహశోషణతాపంబు దీఱు నటుల। శివునికభిషేక మొనరంగఁ జేయఁదలఁచి.

క॥శ్రీకరపూజాద్రవ్యముఁ। జేకొనిచనుఁడంచుఁబంపె శీఘ్రమదూతి। లోకంబు దజ్ఞ విప్రుల। నాకాశ విభుండు కుంభజాశ్రమమునకున్॥

తోహర,

రాజాస్యలుశివపూజాద్రవ్యము రాజాజ్ఞనుగొనిచనిరి।
రాజశేఖరునిద్విజవర్యులునా రాధింపఁగసతిఁగనిరి(౨౦)
అప్పుడువకుళయుఁదప్పకయటఁజనియప్పడఁతులతోఁగల
సి। యొప్పుగ వచ్చినచొప్పనొయ్యన్యము విప్పుగఁదెల్పుచు
మెలసి। (౨౧)

వ॥ అంతనచ్చటశ్రీనివాసుండును.

చ॥ వకుళనుబంపి కార్యగతివారకచక్కఁగఁజేయనెంచితాఁ। బ్రకటమునొబుళింద వరభామినివేషముదాల్చితత్తుఱి। సకలజనంబుతన్నరయ సంగతిదెల్పుచు రానెఱిం

గిదూ। తికలనుబంచెనవ్వనితఁడెండని రాణి కుతూహలం
బునఁ ॥

వ॥ సఖులు రాజపత్నీ ప్రేరితలై యెఱుకులసానికిట్లనిరి.
సఖి॥ శ్లో॥ యాహిమంగళదేదేవి రాజభార్యామిమాఘితి॥
ధర్మదేవతా॥ ఆహ్వానంకింవినోదార్థం హాస్యార్థంవాసితా
ననాః। నాగచ్ఛామివిశాలాక్ష్యః కింకార్యంరాజమందిరే॥

వ॥ అనియిట్లు సఖులుసంభాషించిన తెఱంగు రాజప
త్ని కెఱుకఁజేయ రాణియుఁదానయే తెంచి నవధాన్యయు
తంబైన పుట్టికను దలనుబెట్టికొని సంకు గురిగింజపూసల
సొమ్ములఁబెట్టిమొలనుశిశువునుగట్టి యొప్పుచున్న ధర్మదేవ
తందోడ్కొనివచ్చియిట్లనియె.

క ॥పరభావజ్ఞతవఱలెడి। వరవర్ణినిమామకీన వాంఛి
తముదగఁ। సరగునవెఱిగించిననీ ।వరసినబహుమానమి
త్తునంబురుహాక్షీ ॥

వ॥ అనిన ॥

సీ॥ వినిధర్మదేవతవిభురాణికిట్లను ధర్మదేవతయంద్రు

ధరణినన్ను। కమలనాభునియనుగ్రహజాతుఁడీపుత్రుఁడమ్మ
నాపలుకాత్మనమ్మఁదగును। కఠినంబటంచును గాదనవలద
మ్మబొంకైననను వేగఁబురము వెడలఁ। గొట్టించి నాలుకగో
యించుమిప్పుడు స్నాతయైహరి నమస్కారమొప్పఁ। జే
సిముత్యాలబంగరుచేటలోనఁ। బోసితండులదక్షిణాపూర్ణ
మైన। వాయనంబియ్యనిష్టదేవతలఁదలఁచి। యిష్టసిద్ధు
లఁదెల్పెదనెఱుకఁజెప్పి॥

వ॥ అనిపల్కి చెప్పందొడంగె.

దేశీయకల్యాణి. ఆది.

పల్లవి॥ కనకాంగీవినవే- యీయెఱుక ॥

అనుపల్లవి॥ జనపతిరాణి-కల్యాణి ॥ కన ॥

సకలదేవతల - సాక్షిగదెల్పుదు - సకలంకేందుము
ఖి - ససఖి॥ ॥కన॥ (౧)

తనయకుఁగలసం- తాపంబేమని-ననునడిగెదవమ్మా-
కొమ్మా ॥ ॥కన॥ (౨)

పూదోఁటలోనొక, పురుషునిఁగనినీ, గాదిలిసుతకింత,
చింత ॥ కన (3)

వానిఁ జేపట్టగఁ, వనిత తాపమునీఱుఁ, బూని చెప్పితి భా
వి, దేవి॥ కన (౪)

సుందరరూపునిఁ, జూచి మోహించిన, నందనకిదిమం
దే, పొందే ॥ కన (౫)

వేంకటభూధర, విభుఁడనిమదిలో , శంకింపక నొంచె,
మించె॥ కనకాంగి॥ (౬)

వ॥ ఎఱుకలసాని యివ్విధంబున నెఱుక చెప్పుచు శిలా
ప్రహరణాది రహస్యంబులును దేటపరచి పున గ్గృహీత
తాంబూలయై మఱియునిట్లని యె.

గీ॥ వినవెయింతి యోర్తు వేంకటపతికిఁగా । నీదుకన్యన
డుగనేఁడెవచ్చు । దానికిష్టరీ తిడగనాడిపంపక ।కన్యక్రతు
కఁజాలదన్య మేల ॥

వ॥ అనియిట్లుగ్గడింప, రాజపత్నియు సంతసించి పస
దనంబొసంగ నాటకట్టెరి యెఱుకలసానియు యథాగతిం

జనియె నంతనచ్చటవకుళయు శివపూజానంతరంబున రా
జనియుక్తజనంబులంగలసి రాజునగరికింజనియె ॥

తోహా॥ అందఱునొక్కటనరిగిరిపురమున,కవ్వనితామణి
తోడ । ముందుగ దేవికిఁ, బొందుగఁ దెల్పిరి,ముదితయువ
చ్చినజాడ॥ (౨౨)

క॥ వచ్చినవకుళ నెదుర్కొని।మచ్చికఁగూర్చుండఁబెట్టి
మణిపీఠముపై । వచ్చినకార్యంబరసిన । నచ్చుగనృపసతికి
వకుళయంతయుఁదెలిపెఁ ॥

(*) వకుళా వాక్యము. (*)

బిలహరి . ఏకతాళము .

పల్లి॥ దేవి వెంకటేశ్వరుండు దివ్యపురుషుఁడే ॥
అను॥ దేవకీవసుదేవసుతుఁడే - దీనరక్షణాభిరతుఁడే॥దేవి॥
సురుచిరాస్యుఁడే- సుందరాంగుఁడే - పరమపురుషుఁడే-భ
వ్యశీలుఁడే, నిరతకరుణుఁడే - నిత్యతరుణుఁడే - సరసభా
గ్యుఁడే-సాధుయోగ్యుఁడే- వరవసిష్ఠగోత్రజుండు - వారిజ
రిపువంశభవుఁడు,స్ఫురితశ్రవణఁబుట్టినాఁడు ,ధరణికృష్ణకు
శలనాముఁడే ॥ ॥దేవి॥ (౧)

వ॥ వెండియునిత్యతరుణుండనుటకు రాజపత్ని యర్థం బడుగనిరువదియైదేండ్లవాఁడనియు నీవయసునిత్యంబైనది యనియును వకారంబ మృతవాచకంబుకు పదంబుస్థానార్థకంబగుట నమృతాశ్రయుండుశ్రీహరి యయ్యేఁదల్లాలనచేవకుల్లనైతిని మఱియు మాయన లక్ష్మీనామంబు తల్లాలనచేమాలాభిధానయునై తిననఁబ్రభురాణి యిట్లనియె॥

గీ॥ తలఁపనిరువదియైదేండ్లదనుకపెండ్లి। లేనికారణమే మన్న లేమయరసిప్రాప్తభార్యుఁడపత్యంబుఁ బడయకుండి। కన్యకాంతరసంగ్రహ కాంక్షనొందె॥

ఆర్య॥ మాకురుసంశయ మితరశ్శృత మద్వాక్యాకుమారముద్వాహాత్ ఆహ్వపయ ఝడితిత్వం సుఖమేవ్యసి దేవితత్యముద్వాహాత్॥

వ॥ అనివకుళమాల యుగ్గడించిన.

చ॥ మదినలరారియావకుళమాలికఁదోట్కొనిరాజ్ఞి తత్సుతా। సదనముఁజేరి తావినిన చందముకోమలిదెల్పి మన్నచో। విదితముఁజేసె కన్యకయు వేంకట నాథుఁడు

వచ్చితో౯టలో౯ । జదురులువల్క_రాల౯గొనిచయ్యనరు
వ్విథిమంచు౯దల్లికి౯ ॥

వ ॥ తల్లీనేనిట్లు వివేకరహితనై శిలల౯గొట్టింపనప్పురు
షుండుత్తరదిశకు నిరుత్తరుండై మచ్చిత్తంబుగొని యేగె
నాతనిగుణంబుల నేనేమని యుగ్గడించుదానను అమ్మావే
యేల పురుషోత్తము౯ డతండేసుమ్ము అమ్మహా పురుషుండు
నాపాణి గ్రహణంబుచేసి ప్రాణనాథుండుగాకున్న నిమ్మేని
లో౯ ప్రాణంబులుండనేరవు నిక్కంబియ్యదియన రాజపత్ని
యు నెఱుకుసాని యెఱుకకు౯ జాలసంతసించి వకుళమా
లికంగొనిపోయి రాజునకు౯గాన్పించిన గగనధరణీవల్లభుం
డగణితానందంబు౯జెంది.

ఉ॥ ధరణీదేవియు౯బుల్క_సీనిగదితో౯దంతంబు౯బద్మావ
తీ । వరవాంఛాస్థితి౯గన్య౯గోరివకుళా వామాక్షియాయా
తము౯ । ధరణీనాథున కంతయుం దెలుప మోదంబంది
యాతండు భూ । సురమంత్రిప్రముఖుల్వినంగసభలో౯జొ
క్కొక్కితానిట్లను౯ ॥

తో౯హ ॥ విను౯డీసభికులువిన్నపమొక్కటివిధుసమా

స్యనాతనయఁ । కనకాంగిని వేంకటపతి కొసఁగఁగఁగాం
క్షించితి సద్వినయఁ ॥ (౨౩)

శ్లో ॥ ఇత్యుక్త్వా సంసదినృపః పుత్రమిన్ద్రనికేతనం ।
ప్రేషయామాసరాజేంద్రో గుర్వానయనకాంక్షయా ॥

ప్రాప్తంపురోహితందృష్ట్వా కృత్వార్చాం విధిపూర్వ
కం ! కాలోచితం వాచయిత్వా వన్దమానఉవాచసః ॥

వ ॥ అనికులగురువగు బృహస్పతిని జంద్రాంశజాం
గుఁడైనపుత్రుని చేరావించి యిట్లనియె ॥

తోహ ॥ విన్నపమయ్యావిబుధాచార్యా వేంకటాద్రి
వరపతికిఁ । గన్నియఁబద్మావతినీఁదలఁచితిఘటకులు తామీ
కృతికి ॥ (౨౪)

(*) బృహస్పతి. (*)

తోహ । అదివినిసురగురువధిపునకిట్లనె నయ్యాశుక
మునిని । విదితచరిత్రుని వేఁడఁగనమ్ముని వేగ దీచ్చఁను
పనిని ॥ (౨౫)

క ॥ సురగురుఁడిటుపల్కినవిని । ధరణీశుఁడుతోండ

మానుదనతమ్మునిన ।వ్వరమునిఁదోడ్కొని రమ్మన । గురు
భక్తినతండుదోడుకొనివచ్చెమునిని ॥

వ ॥ ఇట్లువచ్చిన శుకసంయమీంద్రునర్చించి రాజిట్లనియె ॥

హిందుస్థాని. ఆదితాళము.

ప ॥ వినవలెశుకమౌని - వినుతబ్రహ్మజ్ఞాని ॥ విన ॥

అ ॥ మనవియొక్కటిదాని - మన్నించిమదిఁబూని ॥ విన ॥

సనకాదినుతుఁడైన - సారసనేత్రునకుఁ - గనకాంగి
నాపుత్రి - కామణినిచ్చెద ॥ విన ॥ (౧)

కరుణాకరుఁడయి - కల్యాణకార్యము - బిరనుఘటింపఁజేసి - పేరొందవలెనయ్య ॥ విన ॥ (౨)

శ్రీవేంకటేశ్వరునిఁ - జిత్తపద్మమునందు, సేవించిముక్తిని, జేకొన్నసిద్ధాత్మ ॥ విన ॥ (3)

వ ॥ ఆకాశరాజుశుకమునిచేఁబంపిన కల్యాణపత్రికాభిప్రాయము ॥

శ్లో ॥ చైత్రశుక్లత్రయోదశ్యామేతత్పత్రంవిలిఖ్యతే । శ్రీనివాసాయకృష్ణాయవేంకటాచలవాసినె । కన్యాంపద్మావతీం తుభ్యందాస్యామీతి మతిర్మమ । తామంగీకురుగోవిందవివాహావిధిపూర్వకం ॥

వ ॥ అని యిట్లుశుభ రేఖవ్రాసి యిచ్చియంపశుకమునియు శ్రీవేంకటాద్రిపతికడఁ జేరి యభ్యర్చితుండై హరి కిట్లనియె ॥

హిందుస్తాని. ఆదితాళము.

ఈశాయాలకింపవే, జగదీశానన్పాలింపవే ॥ఈ॥(౧)
ఆకాశావనీపతి, న, న్నంపెవరసమ్మతి ॥ఈ॥ (౨)
అవనిజాతరూపిణి, తన, యాత్మజామణి ॥ఈ॥ (3)
దేవానీకుభార్యగా, తానీ, భావముంచెగా ॥ఈ॥ (౪)
వేంకటాద్రిభూషణా, వేద, వేద్యకారణా ॥ఈ॥ (౫)

క ॥ కుంకుమపంకాంకితయక । లంకా లంకారమంగళసముజ్జ్వలతా । టంకమయ పత్రికామణి । పంకజనేత్రునకుఁదెల్పెఁబరిణయసిద్ధిక ॥

శ్లో॥ మాకురుష్వాత్రసందేహం కన్యార్థంపురుషో త్తమ। వైశాఖశుక్లదశమీభృగువారే శుభేదినే। బంధుభిస్సహసంప్రాప్యమాముద్ధృత్యానుగైస్సహ; హర్షేణ పాణిగ్రహణం కర్తవ్యంమే మనోగతం। అధికంలేఖనీయం తేకిమస్తిపురుషోత్తమ॥

వ॥ అనియిట్లున్న పత్రికయభిప్రాయంబెఱింగి బదులుశుభరేఖవ్రాసియిచ్చెనెట్లన్నను॥

శ్లో॥ అఙ్గీకరోమిరాజేంద్రకన్యాంతవవిశాంపతే। లిఖితవ్యంవిశేషేణకింతేఽస్తినృపసత్తమ। విశేషజ్ఞోఽసిధర్మాత్మావేత్తిసర్వంశుకోమునిః॥

క॥ నరనాథనీదుకన్యను। వరియింపఁగనిక్కముగను వచ్చెదనటకున్। గరమన్నియెఱుఁగుశుకముని। వరమతులకునధికమేమివ్రాయఁగమీకున్॥

క॥ చతురాక్షర యుతదూతీ। ప్రతినిధిసత్కుంకుమాక్తపత్రికగడుస। మ్మతిమాధవుఁడంపినముని। పతిగొనియాకాశభూమిపతికడకేగెన్॥

వ ॥ అంతకువకుళయు నిచటికివచ్చి తనసఫలోద్యో
గంబు దెలుప గోవిందుండానందంబుఁ జెంది సంస్మరణమా
త్ర సన్నిహితులగు శేషగరుడులచే శివచతుర్ముఖా దుల
రావించి వారితోడఁ గల్యాణ విషయమైనసల్లాపించుచుండఁ
జతుర్ముఖుండిట్లనియె ॥

శంకరాభరణము. రూపకతాళము.

ప ॥ ఆలకింపవే - దేవాయాల ॥

అ॥ శ్రీలతాంగిలోలభక్త - జాలపాలనైకశీల ॥యా॥

ఏలయూరకున్నవాఁడ - వేలజగతివచ్చినాఁడ - వాల
స్యముఁ జేయఁగూడ - దయ్యామంచికిమాయయ్యా ॥ఆ॥ ౧

ముందుగాను వేడ్కతోడ - మురహగ మనమున్న జా
డ - పొందు దెలసివారుగూడ - బోదమచటికి, మనము,
బోద ॥ ఆ ॥ (౨)

వేంకటేశస్నానమాడి - విహితభక్తినగ్నివేఁడి - పంక
జాక్షకులముపాడి - పట్టినదువవే నీవు పట్టిన ॥ ఆ ॥ (3)

వ ॥ అని యిట్లు పలుకుచున్న బ్రహ్మతోడ రమానా

ఘుండు కొల్లాపురిఁజేరియున్న లక్ష్మీదేవిిందలంచి లోకరీతి గాదుఃఖించుచు నిట్లనియె ॥

—(*) హరివాక్యము. (*)—

ఘంట. ఆదితాళము.

ఏమని తాళుదునోవిధినే, నేమనఁజాలుదునో ॥ విధి ॥

నిమునమైననే , నీరజనెడఁబాసి, శుములుచు నిట్లుంటి నా ॥ మునునే,శుములు ॥ విధినే ॥ నేమని ॥ (౧)

రాముడుఁమునుదన , భామినినెడఁబాసి, యేమనితాసైఁచెనో॥ రాముఁడు ॥ఏమని ॥ విధినే ॥ నేమని ॥ (౨)

వేంకటాద్రినిటు , సంకటపడునా , కింకనుఞాండ్లేలా ॥ యీనా , కింకను ఞాండ్లేలా ॥ విధినే ॥ నేమని ॥ (3)

వ ॥ అనియిట్లుహరివచింపఁ జతుర్ముఖుండు ॥

గీ ॥ తొల్తఁజెప్పక నీవిప్డుదుఃఖమొందఁ ।దగదుశ్రీదేవిఁదోడ్కొనితప్పకిప్పుడ। వచ్చెదనటన్న విధినిల్పి వారిజాక్షుఁ। బిలిచియిట్లనుహరి యతిప్రియముదోఁప ॥

జంఝూటి. చాపుతాళము.

ప ॥ నీరజాప్తకర, వీరపురికి నేగి, శ్రీరమణీదేవి ॥

అ ॥ చేరిమారజనని, నూరడిలఁగఁబల్కి, వారకనిటు దేవే ॥ నీరజా ॥

పరమసుందరినీదు, పతికడురుజచేత, బడలియున్నాఁడనుము, బిరనురాకుండినఁ, బ్రియునిఁ జూచుటనీకుఁ, దొరకుటయఱుదనుము ॥ నీ ॥ (౧)

అరమరలేకనీవాడినదేనమ్ము, సరసిజహితపొమ్ము, సరగునవేంకటశైలమునకుఁదెమ్ము, సాగరసుతలెమ్ము॥నీ॥ (౨)

శ్లో ॥ ఇత్యుక్తఃప్రణిపత్యాథవాసుదేవంరథేస్థితః । కరవీరపురంగత్వా యథోక్తంతత్తథాకరోత్ ॥

—*)కొల్లాపురికేగిసూర్యుండుశ్రీదేవితోడఁబల్కుట(*—

చాపుతాళం.

తల్లిరావమ్మ, సాధ్వీమ, తల్లిరావమ్మ ॥

ఉల్లమునఁగల, పెల్లుకోపముఁజల్లఁజేసుక, చయ్యనను,మా ॥ తల్లి ॥ (౧)

నిరతమును నీవిరహామనుసం జ్వరముచేహరి పరువు
చెడెనమా॥   ॥ తల్లి ॥   (౨)

మఱుఁగిడక నొకమాటఁజెప్పెద నరుగదెంచినఁ బ్రి
యునిఁజూచుట॥   ॥తల్లి॥   (3)

అమ్మనాపలుకాద్యతినివిన వమ్మవేంకటవరునికొమ్మ(౪)

గీ॥ తపనసముదీరితోక్తిసం తప్తశల్య । సమమగుచు
దాహమొనరింప శ్రవణములకు। మిగులవగఁజెందిగుంది
లక్ష్మీవధూటి। వెంటరవిరాఁగఁదాఁజేరె వేంకటాద్రి ॥

వ॥ శ్రీదేవివచ్చునంతకు హరియుఁ దదాగమంబెఱిం
గి మున్ను గ్గడించిన విధంబున మోసంబుతో వేసంబువే
సికొని మృగదేవుని యెడమభుజంబుపై నొకకరంబిడి వే
ఱొకకరంబు వాణీపతిమెడపైనిడుకొని కదురుజఁబడలినవ
డువున విడంబించుచున్న తనయొడయనింగని జడుపుతో
డసిరిపడఁతియుహరికడకేగి సంపంగిపూలచే వేంకటేశపద
పంకజయుగళిపైఁ బుష్పాంజలియిడి తదాలింగితయై కు
శలవార్తఁజరుపుచు హరితోడ నేకాంతగృహంబున కేగి
కల్యాణ కథ విశదంబుగానెఱింగి యిట్లనియె.

(౮)

తోహర

జీవితేశనీచిత్తమునందున్న,జింతింపఁగనిఁక వలదు ।
పావనగుణకల్యాణపరంపర, కావలసినఁగాఁగలదు॥(౨౬)
మించిదిననుఁబిలుపించినకారణ,మంచితగుణ యొఱఁగింపు।
మించినవిధిచింతించిననేమగు, వంచనవిడినన్నంపు॥ (౨౭)

వ॥ అని యిట్లు సిరిపల్కు.

(*) హరివాక్యము. (*)

బ్యేహాక్-ఆది.

పల్లవి॥ నను విడనాడ న్యాయమా రమణి॥ ॥నను॥

అను॥ కనకాంగినీమది కఠినంబుచేసుక॥ ॥నను॥

ఏప్రొద్దువచ్చునో ఎన్నఁడుచూతునో,
నాప్రాణనాయిక నళినాక్షిననియున్న ॥నను॥ (౧)

నినుఁబాసినట్టియా నిముసము యుగముగ,
మనసునఁదోఁచినే మఱకుందుచుండఁగ ॥నను॥ (౨)

వెదకుచువచ్చినిను వేంకటశైలమందు,

మదిగల్గినిల్చితి మన్నించిప్రోవక॥　　　　॥నను॥　　(3)

శ్లో॥ వదత్యేవంహృషీకేశే సాస్మరత్పూర్వికాంగిరం।
తామఙ్గీకురుగోవింద వివాహవిధిపూర్వకం॥

వ॥ అనిపలికి,

గీ॥ నీరజాలయ పెండ్లికై నిల్చెనంత। తైలమంటంగ
నాథుండుతన్నుగోర ముద్దు మొగమందుచిఱునవ్వుమొల
కలెత్త। పెండ్లికొమరుండవగుమని పెట్టెబొట్టు.

—(*) శ్రీదేవి యారతియెత్తిపాడుచు (*)—

(*) హరికిం దలయంటుట. (*)

హంసధ్వని-ఆది-ఏక.

పల్లవి॥ శోభనశోభనమే సుందరమూర్తికి　　　॥శోభ॥

అను॥ సౌభాగ్యమిచ్చిసాధ్వీ సంతతింబ్రోచువానికి॥శోభ॥

నారదతుంబురు నవ్యవీణాగాన సారజ్ఞుండౌదేవసార్వ
భౌమునకెప్పుడు॥　　　　॥శోభ॥　(౧)

కుసుమాయుధునింగన్న కోమలవిగ్రహునకు బిసరు

హానేత్రునకు లసితాబ్జవదనునకును॥ ॥శోభ॥ (౨)

సంకటములనుబాపి కింకరజనులఁబ్రోవ, వేంకటశైల మందు వెలసినప్రాణపతికి॥ ॥శోభ॥ (3)

గీ॥ రత్నకంకణశింజిత రవముతాళ । గతినివిలసిల్లన స్వరోగానమమరఁ ।దామరసనేత్రసంపంగితైలమంటి । న లుగుజలకంబుఁదీర్చెను నాథునకు ను.

వ॥ మఱియు సిరియులోనుగాఁగల యెల్లవారలు కృతమంగళస్నానులైన యనంతరమున వసిష్ఠానుమతిచే వేంకటనాయకుండు పుణ్యాహవాచనగణేశమ కులదేవతా ప్రతిష్ఠాది శుభకార్యంబుల నిర్వర్తించి శివవిరించులతోడ నాలోచించి.

ఉ॥ శ్రీపతికోరివిత్తపతి చేధనమణ్ణముగాఁగ్రహించి సం । ఖ్యాపరిమాణకల్పితస కారుణపత్రముగాలవృద్ధులు। న్దోపఁగవ్రాసియిచ్చెసుమనోగణ మచ్చెరువందసాక్షిసం । ప్రాపితహస్తలేఖనవిభాసురమున్సరసీతటంబునన్ ॥

గీ॥ భోజనంబులేక పోరాదుపెండ్లికి । నను విరించి

మాటవినిరమేశుఁ। డనలుఁబిల్చినందుమాకాశతీర్థాది।
పాత్రలందునరసభక్తమనుడు ॥

వ॥ అతండట్లచేయ నందరతోడ వింతయగువిందార
గించి గోవిందుండు రమతోడ గరుడారూఢుండై నారా
యణపురంబునకుఁ గల్యాణార్థమైవిజయంబుసేసె ॥

హుసేని. ఆదితాళము.

వెడలె వేంకటపతి, వేడ్కతోఁబెండ్లికై ॥ వె ॥

కడువడిగరుడుని, స్కంధంబుపై నెక్కి, పడతియుఁ
దనతోఁబైనమైరాఁగా ॥ వె ॥ (౧)

విందెల్లవారికా, నందంబుతోఁజేసి, ముందుగశకము
ని, మోదముతోఁగని ॥ వె ॥ (౨).

నారాయణపురి, చేరువఁజేరపరి, వారముతోసుర,వర
మునులునురా ॥ వె ॥ (3)

వ॥ ఆకాశరాజు హరికెదురుగా నేతెంచికొని పోవుట.

ద్విపద ॥ శ్రీరాజితాత్మపురీ నికటంబు,

వారిజాక్షుఁడుసేరవచ్చినాఁడనుచుఁ ॥ (౧)

దగురీతినాకాశధరణీశుఁడెఱిఁగి,
యగణితపుణ్యాహమష్టనగణంబు ॥ (౨)

వినుతకౌతుకమునువేడ్కతోఁజేసి,
కనకరత్నప్రభాకలితభూషాళిఁ ॥ (౩)

గై సేయసుతఁజెలికత్తెలతోడ,
వాసవసఖుఁడంపెవరమతితోడఁ ॥ (౪)

బురముశృంగారసంపూర్ణంబుఁజేసి,
ధరణీశుఁడనుజన్మతనుజులఁగూడి ॥ (౫)

యనుజన్మతనుజులనాత్మమంత్రులను,
ఘనముగాఁబురము శృంగారింపఁజాటఁ ॥ (౬)

బంధుఁడుజనులనుబలములఁగూర్చి,
యింపుగాశ్రీహరికెదురేగవలయు ॥ (౭)

ననిపల్కియైరావతారూఢుఁడైన,
తనయుఁదోడ్కొనియేగఁదనదేవికాజ్ఞ ॥ (౮)

యొసఁగియందఱతోడనొప్పుగా వెడలె,
బిసరుహాక్షునకతిప్రియముదీపింప ॥ (౯)

పూజార్హవస్తుసంపూర్ణపాత్రములఁ,
దేజరిల్లఁగఁగొంచు దేవితోఁగూడి ॥ (౧౦)

ముత్తైదువలుతనముందఱనడువ,
మత్తేభయానపద్మావతీకన్య ॥ (౧౧)

చెలులతోఁదాఁగూడి చెలువంబుమిగిలి,
కలకంఠియొప్పారెకలశపయోధి ॥ (౧౨)

వెలువడియచ్చరవెలఁదులఁగూడి,
వలనుగాదేవతావరులెల్లఁగొలువ ॥ (౧౩)

నైరావతమునెక్కిహరినివరింపఁ,
గోరివచ్చెడుసిరికోమలియనఁగ ॥ (౧౪)

వందిమాగధసూతవైతాళికాది;
బృందంబుగ్రందుగాఁజేరికొనిపొగడ ॥ (౧౫)

గాయకాదిజనంబుగానంబుతోడఁ,
బాయకనటనటీప్రచయంబునాడ ॥ (౧౬)

పటపటమని చెసల్ పగులంగ భేరి,
పటహాదిరవములుప్పతిలంగఁబోయి ॥ (౧౭)

నలినాక్షుఁడగ్గరినాకేశగురుఁడు,
తెలుపఁగఁబతిరమాధిపతినర్చించె ॥ (౧౮)

వ ॥ ఆకాశరాజు గురుబోధితుఁడై యర్చించి హరిపదపంకజంబులఁ బద్మావతిచేనర్చింపఁజేసిధన్యుండనైతినని యానందంబునఁబొగడె ॥

దేవగాంధారి. ఆదితాళము.

ప ॥ ధన్యుఁడనైతినే మాన్యుఁడనైతిని, ధరలోశ్రీహరికృపను, అతి ॥ ధన్యు ॥

అ ॥ కన్యగాఁగఁ గమలాలయదొరకిన, కతనహరినిఁ జేరితిగడతేరితి, మేలొందితి ॥ధన్యు ॥

మనసునిల్పిప్రాపంచికేచ్ఛలను, మానియూనియ మనియమాదులఁ, గనుగొనంగఁగోరెడుసనకాదులు, గానట్టిపరమాత్మునిఁగనుఁగొని॥ ధన్యు ॥ (౧)

ఎల్లజగంబులడంగినతఱిలో, నేకమూర్తియైవటపత్రంబున, నుల్లముంచిపవళించిబాలుని, నుదధిశయనుఁగనులారగనుంగొని ॥ ధన్య ॥ (౨)

కలికాలంబునఁగలుషహతాత్ములఁ,గరుణఁజూచి కాపాడఁగమదిదయ, గలిగివేంకటాచలమునవెలసిన, కౌస్తుభాద్యలంకారునిఁగనుఁగొని ॥ ధన్య ॥ (3)

ఉ ॥ విధిపుత్రుండటదెల్పరాజుఁగని విశ్వేశుండుగొంటాడిన । గ్రపథితంబైనసపర్యనంది కమలాపద్మావతీ యుక్తుఁడై । పృథుకౌతూహలమొప్పఁగాఁజనినత ప్రేమాస్పదన్నుగణన । తత్కథితప్రక్రియవేడి వెండియు సముద్యద్వాహనారూఢుఁడై ॥

పంతు వరాళి . ఆది .

ప॥ వేంకటేశ్వరుడుగరుడవాహనుఁడై,వేంచేసెనుబురిలో॥

అ ॥ పంకజాక్షుఁడాపద్మాదేవితోఁ, బద్మావతితోఁబరమమోదమున ॥ వేంక ॥

వాణీపతిశర్వాణీపతిగీ ,ర్వాణాధిప సురవారమెల్లెడల ,
రాణఁగొల చిరాశుకాది మునులతో, రాజవీధులనురాజ
మానుఁడై ॥ వేంక ॥ (౧)

గంధతైలకరదీపవాసనా, సుధంఛితఘనసార సాంబ్రాణి
ధూపములు ,బంధురకర్ణసుమాదివాసనలు ,ప్రబలనబ
లలాడఁగసన్నిధిలో ॥ వేంక ॥ (౨)

వందిసూతమాగధవైతాళిక ,వాంశికవైణిక, వాదకజన
ములు, సందడించితనముందరనడువఁగ ,మందహాసమున
నానందింపుచు ॥ వేంక ॥ (3)

వ॥ ఇవ్విధంబున శ్రీహరిశ్రీదేవితోడ గరుడారూఢుండై యైరావతారూఢయైనపద్మావతితోడ నారాయణపురవరంబునవేంచేయుచో నాహనంబుండిగిదుగా దేవిని వరసిద్ధికై పద్మావతీ యుక్తుండై పూజించియేగి మున్నతనయాజ్ఞచే విశ్వకర్మ నిర్మించియుండుదివ్యాలయంబుఁ జేరరాజునునిశ్చితార్థంబుజరిపి పద్మావతీకన్యాలలామంబుఁదోడ్కొని నిజగృహంబునకేగియనుజన్మునిగోవిఁదుక

డకువిందునకుఁబిల్చుటకై యనుపనతఁడే తెంచి శ్రీహరినిఁబి
ల్వహరియిట్లనియె ॥

ఉ ॥ ఆకొనిడస్సినారు వకుళాదులుమానులు దేవతావ
రుఁల్వాకముసేయఁగాననలుఁబంపెదముందుగవీరిద్మపుత్రుల।
న్వాకటరీతిఁజేసి మఱిపంపుము నాకురసోజ్వలాన్నమం।
చా కమలేశుఁడాడ ముదమందుచు నేగెను దొండమా
నుఁడుఁ ॥

అని యిట్లానతియ్య ॥

వ ॥ రాజానుజుండగు తోండమానుండు హరియాజ్ఞ
చొప్పునవిందారగింపఁజేసె శ్రీహరియునుసుఖసుప్తుండై వే
కువమేల్కాంచియందఱతోడఁగృతమంగళస్నానుండై కా
ల్యకృత్యంబులఁదీర్చియాకాశరాజునకుఁ గుబేరునిచేఁజెప్పి
పుత్తెంచినవిధంబు ॥

శ్లో ॥ నమయోర్భోజనం కార్యం లబ్ధ్వాచపరమేష్ఠినా।
మాత్రాపుత్రోహి తేనాపి వయంపంచాన్నవర్జితాః॥

రాజ్ఞస్తు భవనేరాజా రాజపత్నీ యశస్వినీ । కన్యాపురోహితో భాగితా తేఽపిపంచాన్నవర్జితాః ॥

భోజనమ్మునిముఖ్యానాం కర్తవ్యం పూర్వమేవహి ।
ముహూర్తకాలేరాత్రౌతు నాడికాస్యుస్త్రయోదశ ॥
తదాఽసాధ్యంమహారాజరాత్యాగింబ్రాహ్మణభోజనం।
వ॥ అనిన.

గీ ॥హరియనుజ్ఞనధిపుఁడవనీసురులకెల్లఁ ।దృప్తిఁగాఁగ భుక్తి తెఱఁగునడిపి। యిచటికేగుదెంచి యిందిరానాథుని । వేడ్కఁగొంచుఁజనియె వేశ్మమునకు ॥

వ ॥ శ్రీహరియు సపరివారుండై రాజమందిరాభ్యంతరకళ్యాణమంటపంబుప్రవేశించి కృతకృత్యుండగు రాజుచే సత్కృతుండై పద్మావతీ కన్యారత్నపాణిగ్రహణంబొనర్చె నెట్టనిన ॥

శహన . ఆది .

ప ॥ పారావారసుతాపతి,పద్మావతిఁజేపట్టెనుముదమున॥

అ ॥ సారానంద ముతోడను, సకలదేవతలు సరసనుండఁగను ॥ ॥పారా॥

కోరినటులనభ్యాగతుఁడై హరి, చేరినాఁడుమనకల్లుఁడుగాన
నిసారభక్తి ధరణీపతి తనపద,సారసంబు లనుసదర్చసే
యఁగ ॥పారా॥ (౧)

వరవసిష్ఠ ముఖమునిమంత్రంబులు, వాద్యఘోషములు
వైదికలౌకిక,సురుచిరమాంగలికాది కృత్యములు సారిదిన
డువసురసుదతులుపాడఁగ॥ పారా॥ (౨)

వరాయవేంకటపతయేపద్మా, వతింకన్యాందదామియని,ధ
రవరుండు, ధారాపూర్వముగాఁ దన, కరపద్మంబునఁ గ
న్యాకరమిడ ॥ పారా ॥ (3)

కానడ, చాపు, మంగళము.

ఆరతి మంగళారతి అరవిందనేత్రున ॥కారతి॥

మారశతసుకుమారునకు,గోపీ,జారునకుభక్తాళికరుణో,దా
రునకుదివ్యాబ్జమాలా,హారునకుసువిహారునకుమాక్తి ॥కా॥
పద్మమునునుదయించిప్రబలా,పద్మధనమొగిఁ జేయుకలికికిఁ
బద్మనేత్రునిసతికిపద్మా వతికిహితమతికిఁ॥గర్పూ॥రారతి॥౨॥
కప్పములఁగొనికలినిభక్తుల, ముప్పులనుబోఁద్రోచిరొప్పు

ల, కుప్పయామా వేంకటప్పకు మెప్పుగా నేనిత్తుమాణిక్యా
రతి ॥మంగ॥ ॥ఆరతి॥ ॥౩॥

కాంభోజిరాగం, ఝంప.

పల్లవి॥ మంగళంబగుగాత మాధవున కెప్పుడు॥
అను॥ మంగళముమంగళము మమ్మేలుదేవునకు।
మంగళముమంగళము మహితభావునకు॥ ॥మంగ॥

బంగారుదువ్వలువ రంగుగానంగమునఁబొంగారుచుం
డుబలుశృంగారనిధికి॥ ॥మంగ (౧)

మోహినీరూపమున మున్నుమన్మథహరుని, మోహింప
జేయుబలు ముద్దులయ్యకు, పాహిపాహియటన్న పర
మభక్తులఁ బ్రోచి ద్రోహిజనులభవాబ్ధిఁ ద్రోయు శ్రీహరికి
మంగళం॥ (౨)

శుకనారదాదిసంస్తుతగుణాలంకృతికి వకులాంగనామ
ణివరదానకృతికి, సుకవిబృందావన స్ఫురితనిత్యా దృతికిఁ
బ్రకటవేంకటకుధర పతికిసద్గతికి॥ మంగళం॥ (౩)

పద్మావతీపరిణయము,

సంపూర్ణము.

			శుద్ధము.
			గృణ్ణ
		౨౦౯	సారజ్ఞ
		గూథ	గూఢ
	౧౭	విందు	విండుడు
౩	౧౪	భవతాద్భాగర్ణవ	భవతావద్భాగర్ణవ
౧౬	౧౭	సర్వాశ్రయయా	సర్వాశ్రయా
౩౩	౫	త్వయాయత్ర	త్వయాయాత్ర
౪౦	౧౦	తరశ్శృత	తరంశ్రుత
౪౨	౮	జాంగు	జాతు
,,	౧౩	నయ్యాశుక	నయ్యావినుశుక
,,	౧౪	వేగదీచుణను	వేఘటియించు,
౪౮	౧౨	చాపుతాళం	రీతిగౌళ-చాపు.

,,	౧.		
౫౨	౯	శ	
,,	౧౨	మణ్జాము.	
౫౬	౧౨	కడతేరితి మేలొ	
౫౮	౪	ఘనసారసాంబ్రాణి	
౬౧	౭	ధర	నర
౭౨	౭	బంగారుదువ్వలువ...	మంగళంబలరు
			గాంతరంగాబ్జ
			గుణకుదుస్టార
			భంగునకుబంగ